



జ్ఞాన యోగం


విచారణ

శ్రీనాన్నగారు









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **శ్రీ నాన్నగారు** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **శ్రీ నాన్నగారు** వారి వెబ్ సైట్: http://www.srinannagaru.com
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని
సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

శ్రీ నాన్నగారి వారి వెబ్ సైట్:


http://www.srinannagaru.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014


శ్రీ నాన్నగారు

శ్రీ నాన్నగారు

ఆంగ్ల మూలం

మీరా పైకేలెన్

అనువాదం

డా॥ ఆర్.ఎ. నాయక్

ప్రథమ ముద్రణ

2002 జూన్, 2002

ప్రతులు: 1000 కాపీలు

ప్రచురణ

శ్రీ రమణ క్షేత్రం,

జిన్నూరు - 534 265

ముద్రణ

శ్రీరామ్ గ్రాఫిక్స్, బ్యాంక్ వీధి, పాలకొల్లు

ఫోన్: 22438, 24278

మీరా మైసిలెన్
బాక్స్ 1305
న్యూ పోర్ట్, **ఒరిగన్ 979365**
యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
ఫిబ్రవరి 1, 2000.

శ్రీ నాన్నగారిని ఇదివరకెన్నడూ నేను కల్సుకోలేదు; ఇదే మొదటిసారి వారి వద్దకు వెళ్ళడం! తిరువణ్ణామలైలోని 'ఆంధ్రాశ్రమం' భవనం డాబా మీద, షామియానా క్రింద కూర్చుని ఉన్న అనేక మందిలో నేనూ ఒక దాన్ని. అక్కడ ఏమి జరుగనుందో తెలియక, అలావేచి ఉన్నాను. అంతలో నిశ్శబ్దంగా, నెమ్మదిగా జనం మధ్యలోంచి నడచుకుంటూ ఒక వ్యక్తి ప్రవేశించారు! ఒక్కొక్కరినీ నింపాదిగా చూస్తూ గది ముందరి భాగంలో వేసి ఉన్న ఆసనమలంకరించారు. కుర్చీలో కూర్చుని

అందరివైపూ అలాచూస్తూనే ఉన్నారు. కొందరిపై దీర్ఘంగా దృష్టి సారిస్తున్నారు; కొందరిపై క్షణంసేపే దృష్టి నిలుపుతున్నారు. తనవైపే త్రిప్పిఉన్నా అందరి ముఖాలను అటునుంచి ఇటు, ఇటునుంచటు పరిశీలిస్తున్నారు. చిరునగవు చిందిస్తున్న వారి వదనంలో కాంతి, కోమలత్వం, ప్రేమ, మాధుర్యం తొణికిసలాడుతున్నాయి. అప్పుడపుడెవరైనా పండ్లు, పుష్పాలు, దండలు కానుగ్గా సమర్పిస్తున్నారు. ఆ కానుకల్ని వారు చంటిపిల్లవానిలా ఆశ్చర్యంతో, అప్పుడే మొదటిసారిగా వాటిని చూస్తున్నట్లుగా చూచి, ప్రేమతో మృదువుగా స్పృశించి, చాలమటుకు ఆ సమర్పించిన వారికే ప్రసాదంగా ఇస్తున్నారు.

ఇదిలా జరుగుతుండగా నాలో ఒక భావావేశం పెల్లుబుకుతోంది! ఏదో కదలిక

వేగంగా నాలో జరుగుతోంది! వారు నావైపు చూడాలని ఆశించాను. ఆగది చైతన్యపూరితమై ప్రేమతో స్పందిస్తోంది! నాలోని 'శక్తి చైతన్యం'లో ఏదో మార్పువస్తోంది! నేను కరగిపోతున్నట్లుగా అనిపిస్తోంది! "దయచేసి నావైపు చూడండి; మీ కన్నులనుండి ప్రవహించేదేమిటో నాకు అనుభవంలోనికి రానీయండి!" అని లోపలే అనుకుంటున్నాను. అంతే, వారు నాపై దృష్టి సారించారు! అది కొద్దిసేపే! అయితేనేం, అదిచాలు! నా కళ్లవెంట ధారలు! నాలో ఏదో తెరచుకున్నట్లైంది! నా హృదయం ద్రవీభూతమై విచ్చుకున్నట్లు భావన! నా దేహమంతా పట్లువదిలి తేలికవుతోంది! తల్లి ముద్దుగా తన బిడ్డను చేతుల్లో తీసుకున్నట్లు, నన్నూ వారు లాలిస్తున్నట్లు అనిపిస్తోంది! నావైపునుండి దృష్టి ఇతరులపై మళ్లించి,

ఇంతలో, ఎంత నెమ్మదిగా లోపలికి వచ్చారో, అంత నెమ్మదిగా గది వదిలి వెళ్ళారు. వారు దైహికంగా గది విడిచివెళ్ళారు కాని, నిజానికి వారు 'ఇక్కడే' ఉన్నారు! ఈ భావన అలా నాలో ఉండిపోయింది. రోజు గడుస్తున్నా, ఆ భావన నన్ను వదలనేలేదు!

నాన్నగారిని రోజూ అనేకసార్లు చూచే అవకాశం ఉందని నాకు తెలిసింది. అందుచేత అదే మధ్యాహ్నం వారి దర్శనార్థం ఒక పూలమాల పట్టుకొని మరీ వెళ్ళాను. వారి సమీపానికి వెళ్ళి, వారి పాదాలు తాకి, వారి కళ్ళల్లోకి మళ్ళీ చూడలని నా ఆకాంక్ష! ముందటి నా అనుభూతిని మళ్ళీ పొందాలని, వారి ప్రేమ ప్రవాహాన్ని నాలో నింపుకోవాలనీ, నాలోని ప్రేమ నా అంతరాంతరాల్లో ఇంకా రగుల్కోవాలనీ ఆశించాను.

శ్రీ నాన్నగారు ఆనంద స్వరూపులు!

పరిశుద్ధ ప్రేమస్వరూపులు! వారు భగవచ్చింతనామృత పాన మత్తులు! వారి ఆర్ద్ర నయనాలు దృశ్యాతీత విషయాల్ని చూస్తాయి! ఆ కన్నుల్లోకి చూస్తే - ఏదో ద్వారం తెరువబడినట్లై, అక్కడ గోచరమయ్యే అవ్యక్తానుభవం లోతుల్లోకి మునకలు వేయాలని ఆరాటపడుతున్నాను!

ఆ మధ్యాహ్నం వారివద్దకు నడచిపోతున్నాను, నా చేతుల్లో పూలమాల, నా హృదయంలో ఆకాంక్ష! వారు నాతో మాట్లాడారు! మొదటగా 'నేనెక్కడి నుండి వచ్చానో' వివరాలు అడిగి తెల్సుకున్నారు. అడిగినంతసేపూ నావంక తదేకంగా చూస్తూనే ఉన్నారు. అప్పుడు నేను వారినొక ప్రశ్న వేసాను. అది 'శరణాగతి' గురించి. "నేనేవిధంగా నిజమైన శరణాగతి పొందగలను?" అని అడిగాను. ఆ విషయం

వారికి తెలుసని నాకు తెలుసు! ఎందుకంటే వారు ఆ 'శరణాగతి'యందే జీవిస్తున్నారు; వారు ప్రేమభావనలో సంపూర్ణంగా కరగి ఉన్నారు; భగవంతుని సేవలో మునిగి యున్నారు! నాకు వారు సమాధానం ఇస్తుంటే నేను కరగిపోతున్న భావన! వారు మాట్లాడటం మొదలుపెట్టగానే, నా కనులు ధారలుకడుతున్నాయి. వారు మాట్లాడి నంతసేపూ కనుల నీరు ప్రవహిస్తూనే ఉంది! చివరకు నేను నా స్థానంలో వచ్చి కూర్చున్నా, కంటి ధార ఆగిందికాదు! నాలో జ్వాల! వారినుండి వచ్చే శక్తివంతమైన ప్రేమ ప్రవాహం నాలో చొచ్చుకొని పోతున్నది; లోలోపల నాలో అంతటా మార్పు వస్తోంది!

నాన్నగారి గురించి ఆలోచించకుండా ఉండలేక పోతున్నాను. వారిని గురించి ఆలోచించడం అంటే - అదివారు నాలో

రగిల్చిన ప్రేమభావనే! వారి ప్రేమ, నాలోని ప్రేమను - నాలో సదానిలిచి ఉన్న ప్రేమను మేల్కొలిపింది! అది కేవల ప్రేమ! ఏ వ్యక్తికీ, ప్రదేశానికీ, వస్తువుకూ సంబంధించింది కాదు. అది నాకూ వారికి కూడా చెందింది కాదు! మిగిలిన ఆరోజంతా నేను పని చేస్తున్నా, మాట్లాడుతున్నా, నేను నేనుగా కాక వేరే ఏదో స్పృహతో చేస్తున్నట్లు అనిపించింది! నేను ప్రగాఢమైన ఆనందంలో ఉన్నాను!

మర్నాటి ఉదయం తిరిగి సత్సంగానికి వెళ్ళాను. ఈసారి వారి చెంత చేరడానికి, వారి సన్నిధి కోసం, వేచియుండలేక ఆరాటపడ్డాను. నేను గదిలోకి రాగానే వారు నావేపు చూచారు. చాలాసేపు గాఢమైన ప్రేమ దృష్టిని నాపై నిలిపారు. నేనిక కూర్చోలేక వారి చెంతకు దూసుకుపోయాను, పూలు చేతపట్టుకుని! వారు ఎంతో ఉన్నతంగా,

విశాలంగా ఉన్నట్లు కనిపించారు. వారు తప్ప వేరేదీ లేదక్కడ! వారికి ప్రణమిల్లి తలయెత్త గానే, నావంక చూస్తున్నారు. అక్కడ కేవలం అంతములేని ప్రేమ! వారు ఎంతోసేపు నావైపు చూచినట్లుగా అనిపించింది!

నా డైరీలో ఇలా వ్రాసుకున్నాను. "ఈ ప్రేమ జ్వాల నన్నావరించింది. నీ ప్రేమ నా హృదయాన్ని రగిలించడంతో నేను కరగుతూ, కరగుతూ ఉన్నాను. అంతటా నీవే ఉన్నావు, అంతే! నాలో ఆనందం ఉప్పొంగి నన్ను ముంచెత్తింది. నా హృదయం ఆనందంతో బద్దలవుతోంది! ఈ ప్రేమను నాలో బంధించలేను. కరగుతూ కరగుతూ ఉన్న నాలో ఆనందపుటలలు పొంగి పొరలి ప్రవహిస్తున్నాయి. నీవు నాలో నిలిచి ఉన్నావు. ఊరట గొలిపే కన్నీళ్ళు! నిరాటంకంగా కన్నీళ్ళు! చాలా తేలిగ్గా ఉంది! అంతా ఎంతో బావుంది!

నాలో అంతులేని కృతజ్ఞత! దయామయుని కృపకు నేను పాత్రమయ్యాను!"

ఇది జరిగి చాలా రోజులయింది. నాన్నగారిని మళ్ళీ ఎన్నోమారులు చూచాను. అందరికీ నిజంగా వారెంత అందుబాటులో ఉంటారో, అన్నది ఆశ్చర్యకరమైన విషయం! ఉదయం నుండి రాత్రి వరకు వారు అందరినీ చూస్తారు. సందేహాలు తీరుస్తారు; సలహాలు ఇస్తారు. ఎల్లపుడూ తన ప్రేమార్ద్ర దృక్కులతో తన వద్దకు వచ్చిన జనం కళ్ళల్లో చూస్తారు. వారిది పూర్తిగా కారణ రహితమైన ప్రేమ! ఆ ప్రేమ వారి కన్నులనుండి ప్రవహిస్తుంది. వారి హస్తాల్లో, కదలికలో, నిశ్చలస్థితిలో, వారి ఉనికిలోనే ఆ ప్రేమ తొణికిసలాడుతుంది!

ఈ ప్రేమకు అంటుకునే గుణం ఉంది. నన్ను నింపివేసింది. ఈ ప్రేమే నేను! ఈ ప్రేమ యొక్క గంభీరపు లోతుల్లోకి నేను

దిగిపోతున్నాను. ఆనంద పులకలను అనుభవిస్తున్నాను. ఈ ఆనందానికి బాహ్య వస్తువేదీ ఆధారం కాదు. వారి సమక్షంలో ఉన్నా, లేకున్నా ఈ ప్రేమ నా కళ్ళ వెంట ధారల్ని కురిపిస్తుంది. అది భక్తి! మాటలకందని ఆ భావంలో నేను కొట్టుకుని పోతున్నాను. శ్రీ రమణ భగవానులు నడిచిన 'అరుణాచల' పర్వతం ఉన్న ఈ 'తిరువణ్ణామలై' పవిత్ర ప్రదేశంలో అన్నీ 'నేను జాగృతం కావాలి' అన్న నా ఆర్తితో కూడిన ప్రార్ధనను సఫలం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అనిపిస్తోంది!

నాన్నగారూ మీకు కృతజ్ఞతలు! మరల, మరల కృతజ్ఞతలు! మీ దర్శనార్థం వచ్చిన వారికి మీరొక గొప్పవరం!

మీ పవిత్ర పద సన్నిధిని,

- మీరా మెసిలెన్